క్లుప్తంగా

ఉత్సవాలకు సర్పంచ్‌లు గైర్హాజరు

మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెం, స్థంబంపల్లి(పీపీ), మహాముత్తారం గ్రామాల్లో శనివారం రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కాగా, ఈ ఉత్సవాలకు కొంతమంది అధికార పార్టీ సర్పంచ్‌లు హాజరుకాలేదు. వారు చేసిన పనులకు బిల్లులు చెల్లించడం లేదని సమావేశాలకు వెళ్లలేదు.

సభ్యులకు అందని సమాచారం

కాళేశ్వరం: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలకు వ్యవసాయశాఖ అధికారులు రైతు బంధు కమిటీ సభ్యులకు కూడా సమాచారం ఇవ్వలేదని ఆ కమిటీ సభ్యుడు అడప సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్సవాలు చేపట్టినట్లు తెలిపారు. కనీసం గ్రామంలో రైతులు, రైతు బంధు కమిటీ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా ఉత్సవాలు ఎలా చేస్తారని ఏఈఓ సంధ్యారాణి ప్రశ్నించగా గుర్తు లేదని దాటవేసే సమాధానం చెప్పారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అహర్నిషలు కృషి చేస్తుంటే అధికారులు తీరుతో ప్రభుత్వ లక్ష్యం పక్కతోవ పడుతుందని అన్నారు. ఇకపై ఇలాంటి తప్పిదాలు చేయొద్దని డిమాండ్ చేశారు.

కాళేశ్వరాలయంలో దీపాలంకరణ



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వరముక్తీశ్వరస్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం రాత్రి ఆలయంలో దీపాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడి రాంరెడ్డి, సర్పంచ్ వసంత, ఎంపీటీసీ మమత, ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

దళితరత్న అవార్డు అందజేత



మహాముత్తారం: మండల కేంద్రానికి చెందిన మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పక్కల రాజబాపు దళితరత్న అవార్డుకు ఎంపిక అయ్యాడు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంపికైన రాజబాపుకు శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదిగా అందుకున్నారు.

సీసీ కెమెరాల వినియోగంపై అవగాహన



మహాముత్తారం: సీసీ కెమెరాల వినియోగంపై ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం రేగులగూడెం గ్రామంలో అవగాహన కల్పించారు. అనుకోని ఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు చాలా దోహదపడుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూశి దేవేందర్‌రెడ్డి, ట్రాక్టర్, కిరాణషాప్ అసోసియేషన్ యజమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి



గణపురం: మండలంలోని చెల్పూరులో శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వీరవనేని రామ్‌చరణ్ అనే బాలుడు అక్కడిక్కడే మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చెల్పూరు గ్రామానికి చెందిన వీరవనేని సంతోష్ కుమారుడు రాంచరణ్ (13) ద్విచక్ర వాహనంపై కిరాణ సమాను తీసుకొని ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో చెల్పూరు ప్రభుత్వ పాఠశాల వద్ద ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు 8వ తరగతి చదువుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. రాంచరణ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు.

కాటారం: రైతు వేడుకల్లో అసిస్టెంట్ కలెక్టర్, అధికారులు



పంగిడిపల్లిలో మాట్లాడుతున్న సర్పంచ్ ప్రియాంక మహాజన్



టేకుమట్ల: వెల్లంపల్లిలో ఎండ్లబండ్లలో ర్యాలీ..



కాళేశ్వరం: నెమలి ఈకలు, దండలు, రంగులతో అలంకరించిన ఎద్దుతో రైతు



ఘనంగా రైతు దినోత్సవం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని రైతు వేదికల్లో ఏఈఓలు, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులతో కలిసి ఎడ్ల బండ్లు, ట్రాక్టర్‌తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో రైతులకు పది సంవత్సరాల్లో ప్రభుత్వం అందించిన పథకాలపై వివరించారు. రేగొండ మండలంలోని భాగిర్తిపేటలో నిర్వహించిన ఉత్సవాల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు వేదికను ప్రారంభించారు. అలగే టేకుమట్ల, చిట్యాల మండలంలోని ఒడితలలో నిర్వహించిన వేడుకల్లో అదనపు కలెక్టర్ దివాకర పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



టేకుమట్ల: మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దివాకర



మొగుళ్లపల్లి: ముల్కలపల్లిలో..



రేగొండలోని భాగిర్తిపేటలో రైతు వేదికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



మహదేవపూర్: ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు, అధికారులు



కాటారం: దామెరకుంటలో ర్యాలీలో రైతులు, అధికారులు



మొగుళ్లపల్లిలో..



చిట్యాల: నైన్‌పాకలో..



కాళేశ్వరం: అలంకరించిన ఎద్దులతో ప్రజాప్రతినిధులు



కాళేశ్వరం: ఎడ్లబండ్లపై వస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



మొగుళ్లపల్లి: పర్లపల్లిలో



కాళేశ్వరం: డప్పుచప్పుళ్లతో ర్యాలీ..



చిట్యాలలో..



కాటారంలో..



మహాముత్తారంలో..

అమ్మవారి ఆశీస్సులు ఉండాలి



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



పూజలో పాల్గొన్న సత్యనారాయణరావు



పూజలో పాల్గొన్న కీర్తిరెడ్డి

చిట్యాల: గ్రామ ప్రజలకు శ్రీ ఎల్లమ్మ తల్లీ, కంఠమేశ్వర ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చల్లగరిగ గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లీ, కంఠమేశ్వర విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు, బీజేపీ అధికార ప్రతినిధి, నియోజక వర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి, జెడ్పీటీసీ గౌరై సాగర్‌లు వేర్వేరుగా వచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే 75వేలు విరాళం అందజేశారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో అతిథులకు శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ దావు వినోదావిరారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ..

మండలంలోని చల్లగరిగ, ముచినిపర్తి గ్రామాలకు చెందిన లింగమ్మ, కిషోర్‌రెడ్డిలకు సీఏం సహాయ నిధి నుంచి చెక్కులు మంజూరైయ్యాయి. దీంతో లబ్ధిదారులకు ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి శనివారం అందజేశారు.

హామీల అమలులో కేసీఆర్ విఫలం

మొగుళ్లపల్లి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యాడని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు వాపోయారు. శనివారం మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్స్‌లో అన్ని గ్రామాల ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణరావు, డీసీసీ ప్రెసిడెంట్ అయిత ప్రకాశ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కూడా ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. ప్రత్యేకంగా ఏర్పడిన రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. సీఎం కేసీఆర్‌రైతు రుణమాఫీ, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీ, నిరుద్యోగ భృతి వంటి అనేక హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, స్టేట్ ఓబీసీ కో ఆర్డినేటర్ శంకర్ గౌడ్, జిల్లా కార్యదర్శి రవీందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీదేవి, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రెసిడెంట్ కరుణాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుదర్శన్ గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోలినేని లింగారావు, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఒనపాకల ప్రసాద్, నీల రాజు, రాజు, కొమురయ్య, దేవేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై ధర్నా

● జేసీని అడ్డుకొని రైతుల నిరసన



రైతులతో మాట్లాడుతున్న జేసీ

మల్హర్: ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ రైతులు ధాన్యాన్ని తగలబెట్టి కొయ్యూరు–కాటారం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఎంపీటీసీ ఏనుగు నాగరాణి లక్ష్మనారాయణ, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. 45 రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రంలో ధాన్య సేకరణ సక్రమంగా జరగడం లేదన్నారు. కేంద్రాలకు లారీలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. లారీలు రాక కాంటాలైన ధాన్యం బస్తాలు కేంద్రంలోనే ఉంటున్నాయని చెప్పారు. అటుగా వచ్చిన జాయింట్ కలెక్టర్(జేసీ) కూరాకుల స్వర్ణలతను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. సెంటర్‌లోనే రోజుల తరబడి ధాన్యం ఉంటుందని, ఓవైపు అకాల వర్షాలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని జేసీతో మొరపెట్టుకున్నారు. ధాన్యం సేకరణ వేగవంతం చేయడంతో పాటు, కాంటాలు పెట్టిన బస్తాలను తరలించేలా చర్యలు చేపడుతామని జేసీ హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



కాటారం: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



మొగుళ్లపల్లి: మొట్లపల్లిలో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మొగుళ్లపల్లి: నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల్లోనే తల్లిదండ్రులు వారి పిల్లలను చేర్పించాలని మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు శనివారం ఉపాధ్యాయులు ర్యాలీగా గ్రామంలోని వాడవాడలు తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు గురించి గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

కాటారం: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని కాటారం జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం మీస రాజమల్లయ్య అన్నారు. శనివారం మండలంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యా విధానం గూర్చి తల్లిదండ్రులకు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అంతకముందు పాఠశాల ఆవరణలో బడిబాట కార్యక్రమం, ప్రభుత్వ కరపత్రాలు, ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

చిట్యాల: మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన దానవేణి తిరుపతి, చింతనిప్పుల దశరథం రెండు ఇళ్లు ఇటీవల కాలిపోయాయి. దీంతో బాధిత కుటుంబాలకు ఆర్‌డీటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఏరియా టీమ్ లీడర్ లక్ష్మయ్య ఆధ్వర్యంలో శనివారం నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ చింతల శ్వేత సుమన్ స్వచ్ఛంద సంస్థకు సంఘటనను వివరాలు తెలపడంతో వారు స్పందించి ఒక్కొక్క కుటుంబానికి 75 కిలోల బియ్యం, 10 కేజిల పప్పు, 10 కేజిల రాగులు, 10 కేజిల గోధుమలు, 12 లీటర్ల నూనేతో పాటు ఇంటి సామన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పద్మ, గ్రామస్తులు రాంబాబు, శ్రీను, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



సరుకులు అందజేస్తున్న ఆర్‌డీటీ సంస్థ సభ్యులు

గండ్ర జ్యోతి జన్మదిన వేడుకలు

భూపాలపల్లి: బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్దు, వైస్‌చైర్మన్ కొత్త హరిబాబు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ శోభ రఘుపతిరావు, ఎంపీపీ మందల లావణ్యవిద్యాసాగర్‌రెడ్డి, పార్టీ నాయకులు నూనె రాజు, పైడిపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



స్వీట్లు తినిపించుకుంటున్న నాయకురాళ్లు